11 ఇంక్లైన్‌లో రికార్డుస్థాయిలో బొగ్గు ఉత్పత్తి

- ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని, ఫిబ్రవరి 20: సింగరేణి ఆర్జీ–1లోని జీడీకే– 11 ఇంక్లైన్‌లో బుధవారం రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు జీఎం లలిత్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. 2,800 టన్నుల రోజు వారీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను వారం లోపు రికార్డుస్థాయిలో 5, 500 టన్నుల బొగ్గు ఉత్పత్తితో రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. ఈ ఉత్పత్తిని సాధించిన ఉద్యోగులు, సూపర్‌వైజర్, స్టాఫ్, అధికారులను అభినందించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను ఇలాగే కొనసాగించాలని సూచించారు.

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Sri Ponnam Lakshmaiah S/o Late Mallaiah R/o Maruthinagar, Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same. After verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

RCC roofed house bearing H.No. 18-5-270, constructed in the open land in to an extent of **103.00** Square yards Situated at Maruthinagar locality of Godavarikhani of Jangam revenue shivar of Ramagundam Mandal of Peddapalli District bounded as under:

East : road
West : H.No. 18-5-325 of Muppu Narsaiah
North : H.No. 18-5-269 of S. Manikyam
South : Vinayaka Mandapam

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 5 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

IN THE COURT OF HON'BLE PRL. DISTRICT JUDGE : AT KARIMNAGAR
A.S.No. 42 of 2022

Between:-
Gadapa Suriah ...appellant
AND
Kummari Rathnamma and others ...Respondents

To,
R-2 KALVALA VIMALA, W/o Kanakaiah, Age: 55 yrs, occ: House wife, R/o. Qr.No. 3956, Centinary colony, Ratnapur v/o Ramagiri mandal, Peddapalli district, now at Dubbapally v/o Sulthanabad mandal, Peddapalli district.

WHERE AS the above named Plaintiff has filed the Appeal Suit against the Respondents. Notice was sent to you but you have avoided receiving the same. The case is **posted to 13-3-2025 at 10.30 AM** for your APPEARANCE. Therefore, you are hereby directed to appear before the above said court on the said date and time in person or through a pleader.

In default of your appearance the matter will be heard and determined in your absence.

" By order of the Court "
Date: 21-02-2025
Sd/- **T. RAGHUVEER,** B.A.LL.B
Advocate
 # 7-2-894, Mankammathota, Karimnagar
Cell: 98493 53138, 8500947776

నమస్తే తెలంగాణ
CLASSIFIED

CHANGE OF NAME

★ **Emjyala Akhil S/o Emjyala Ravinder** (Old Name)
H.No. 4-84/1, Lingampeta, Chandurthi mandal, Rajanna Sircilla Dist., my surname was changed to **EMJALA AKHIL S/o EMJALA RAVINDER** (New Name)
NTK-00000

★ **Emjyala Ravinder S/o Lachaiah** (Old Name)
H.No. 4-84/1, Lingampeta, Chandurthi mandal, Rajanna Sircilla Dist., my surname was changed to **EMJALA RAVINDER S/o LACHAIAH** (New Name)
NTK-00000

★ **Emjyala Lavanya W/o Ravinder** (Old Name)
H.No. 4-84/1, Lingampeta, Chandurthi mandal, Rajanna Sircilla Dist., my surname was changed to **EMJALA LAVANYA W/o EMJALA RAVINDER** (New Name)
NTK-00000

CHANGE OF NAME

SURABHI BHARATHI, W/O. PURUSHOTHAM RAO (Old name) R/o. H.No. 3-7/2, BANDANKAL VILLAGE, MANDAL MUSTABAD, DIST. RAJANNA SIRCILLA, T.S. INDIA-505404. Hereby declare that I have changed my name as **SURABHI BHARATHI DEVI W/O. SURABHI PURUSHOTHAM RAO (New Name)**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి విఫలం

మాట్లాడుతున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

- 40ఏండ్లు ప్రజలు అవకాశమిస్తే చేసిందేమీ లేదు
- మంత్రిగా ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించక పోవడం బాధాకరం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, ఫిబ్రవరి 20: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియోజకవర్గ అభివృద్ధిలో పూర్తిగా విఫలమయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంథనిలోని రాజగృహాలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంథని నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే కుటుంబానికి 8 సార్లు అవకాశం కల్పించి 40 ఏండ్లు అధికారం కట్టబెడితే ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రిగా శ్రీధర్‌బాబు పదవులు అనుభవిస్తున్నారే తప్ప సొంత నియోజకవర్గాన్ని పట్టించుకోక పోవడం చాలా బాధకరమన్నారు. 40 ఏండ్లలో మంథని ఎమ్మెల్యే కుటుంబం పుట్టిన గడ్డకు ఏం చేసిందని ప్రశ్నించారు. కనీసం సొంత గ్రామమైన ధన్వాడలో ఒక్క బెంచీ అయినా వేయించారా అని ప్రశ్నించారు. మంత్రిగా ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య తీర్చాల్సి పోయి, అవేమీ పట్టించుకోకుండా విదేశాల్లోనే పరిశ్రమలు, ఇండస్ట్రీలు స్థాపించుకున్నారని ఆరోపించారు. మంథని ఎమ్మెల్యే, ఆయన తమ్ముడి పేరిట ఆరు కంపెనీలు డీఎస్ఆర్ సొల్యూషన్స్, డిటాస్ ల్యాబ్స్, డిటాస్ ఇన్ఫ్రా, స్పైరో ఇన్‌ఫ్రా, శ్రీపాద టెక్నాలజీస్, డాటా ఫార్మిక్స్‌లలో మంథని నియోజకవర్గం నుంచి ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలని నిలదీశారు. బెల్లంపల్లి లాంటి మారుమూల నియోజకవర్గానికి చెందిన ఓ కుటుంబం ఆర్థికంగా బలోపేతమై పుట్టిన గడ్డపై మమకారంతో రెండు సాఫ్ట్‌వేర్ సంస్థలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తుంటే, స్వయంగా సాఫ్ట్‌వేర్ సంస్థలు కల్గిన మంథని ఎమ్మెల్యే కుటుంబం మాత్రం ఇక్కడి యువతపై మమకారం చూపడం లేదన్నారు. ఎక్కువ మెజార్టీ ఇచ్చే కాటారం మండలాన్ని కూడా వారు విస్మరించడం బాధాకరమన్నారు. తాను బిజీగా ఉంటే తన తమ్ముడు ఇక్కడ అందుబాటులో ఉంటూ అన్ని చూసుకుంటాడని మంథని ఎమ్మెల్యే చెప్పాడని.. కానీ తమ్ముడు ఏం చేస్తున్నాడో ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికల సమయంలో నోట్ల కట్టలతో రావడం తప్ప వారికి అభివృద్ధి చేయడం తెలియదని విమర్శించారు. మంథని, కాటారంలో ఒక్కో ఐటీ కంపెనీ, పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దీనిపై నియోజకవర్గ ప్రజల పక్షాన మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్‌బాబుకు లేఖ పంపిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, మాచీడి రాజుగౌడ్, ఆరెపల్లి కుమార్, యాకుబ్, పుప్పాల తిరుపతి ఉన్నారు.

జూలపల్లిలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

అంగన్‌వాడీ వ్యవస్థ అస్తవ్యస్తం

పూర్తి కాని పక్కా భవన నిర్మాణాలు.. అద్దె కేంద్రాల్లో అవస్థలు

జూలపల్లి, ఫిబ్రవరి 20 : మండలంలో అంగన్‌వాడీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతున్నది. ఓ వైపు అసంపూర్తి భవన నిర్మాణాలు, మరో వైపు అద్దె భవనాల్లో కేంద్రాల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతున్నది. మండలంలో మొత్తం 29 అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 13 కేంద్రాలకు పక్కా భవనాలున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 6 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10 కేంద్రాలు నెలకు రూ. 15 వందలు చెలిస్తూ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. జూలపల్లి, తేలుకుంట గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మొత్తం కేంద్రాల్లో దాదాపు 15 వందల మంది చిన్నారులకు సేవలు అందుతున్నాయి. జూలపల్లి, వడ్కాపూర్ గ్రామాల్లో ఏండ్ల తరబడి నిర్మాణ దశలో భవనాలు కునుకు తీస్తున్నాయి. కేంద్రాల్లో కిశోర్ బాలికలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇచ్చే సరుకులు, రిజిష్టర్లు, రికార్డులు భద్రపర్చుకునేందుకు ఇబ్బందిగా మారుతున్నదని టీచర్లు పేర్కొంటున్నారు. కనీస వసతులు కరువై అవస్థలు పడుతున్నారు. చాలా చోట్ల కిరాయి తక్కువ ఇస్తున్నారనీ, ఖాళీ చేయాలంటూ ఇంటి యజమానులు ఒత్తిడి తెస్తున్నారు. గ్రామాల్లో అద్దె భవనాలు దొరక్క అవస్థలు పడుతున్నారు. అంగన్‌వాడీ భవనాల మరమ్మతు, కొత్త భవన నిర్మాణాలకు జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తోట లక్ష్మి వెల్లడించారు.

రికార్డులు పరిశీలిస్తున్న రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్

ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

- రామగుండం సీపీ శ్రీనివాస్
- ఇసుక క్వారీల తనిఖీ
- రికార్డులు, వేబ్రిడ్జి పరిశీలన

ముత్తారం, ఫిబ్రవరి 20: ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. ఖమ్మంపల్లి, జిల్లాలపల్లిలోని ఇసుక ఇసుక క్వారీలను సీపీ గురువారం తనిఖీ చేశారు. క్వారీలోని రికార్డులు, వాహనాల వేబిల్స్, లోడ్ పరిమితిని పరిశీలించారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాని సూచించారు. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుంచి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు. వేబ్రిడ్జి పనితీరును పరిశీలించారు. కాంటా పనితీరును పోలీ సు వాహనాలు వేబ్రిడ్జిపై ఎక్కించి తూకం వేశారు. ఓవర్ లోడ్ తో వెళ్లే జరిమానాలు తప్పవని అన్నారు.

ఇక్కడ పెద్దపల్లి డిసిపి డా. చేతన ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘువేంద్ర, గోదావరిఖని ఎసిపి రమేష్, మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ ఐ నరేష్ పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ ఇబ్బందులు లేకుండా చర్యలు

పెద్దపల్లి, ఫిబ్రవరి20: వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని విద్యుత్ శాఖ పెద్దపల్లి ఎస్ఈ కంకటి మాధవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న గరిష్ట విద్యుత్ డిమాండ్ 7.30 మిలియన్ యూనిట్లు నమోదైందని పేర్కొన్నారు. రాబోయే మూడు నెలల్లో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశముందని వివరించారు. ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 34 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 10 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచామని, కొత్తగా 4 ఇంటర్ లింకింగ్ లైన్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. నిరంతరం అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించేందుకు ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని సూచించారు.

భద్రతపై అవగాహన

గోదావరిఖని, ఫిబ్రవరి 20: ఆర్జీ–1 గనుల్లో పనిచేసే వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లకు గురువారం స్థానిక ఇల్లందు క్లబ్‌లో ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అధ్వర్యంలో భద్రతా అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌నకు డీఎంఎస్ సౌత్ సెంట్రల్ జోన్ మెకానికల్ సుధీర్ జీ బైసారే, డీడీఎంఎస్ మైనింగ్ బానోతు వెంకన్న, ఆపరేషన్ డైరెక్టర్ ఎల్వీ సూర్యనారాయణ, విశ్వనాథ్, బిహేరా, రాజ్ కుమార్, ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి రాజ్‌కుమార్, అధికారుల సంఘం కార్యదర్శి పెద్ది నర్సింహులు హాజరయ్యారు. ముందుగా గనుల్లో వివిధ కారణాలతో మృతి చెందిన ఉద్యోగుల ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం డీఎంఎస్ జోన్ మెకానికల్ సుధీర్ జీ బైసారే భద్రతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇక్కడ ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోచం, ఆర్జీ–1,2,3, భూపాలపల్లి ఏరియాల జీఎంలు, రక్షణాధికారులు, ఇంజినీజిర్లు, సేఫ్టీ అధికారులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానిక్ విభాగాల అధికారులు ఉన్నారు.

జయంతి వేడుకల్లో యువకులు

ఛత్రపతి శివాజీ అడుగు జాడల్లో నడుద్దాం

కోల్‌సిటీ, ఫిబ్రవరి 20: ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలని వీహెచ్‌పీ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్, మంథని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శివాజీ జయంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. హిందూ సామ్రాజ్య స్థాపనకు శివాజీ మహారాజ్ సంకల్పం తీసుకున్నారని పేర్కొన్నారు. ధర్మ స్థాపన , హిందూ స్వరాజ్య స్థాపనకు ప్రాణాలకు తెగించిన హైందవ వీరుడు శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ శివాజీ ధైర్య సాహసాలను నేటి యువత తెలుసుకోవాలనారు. భేద భావం లేని మహారాజు ఛత్రపతి శివాజీ అని, యుద్ధ విద్యలో ధర్మ రక్షణలో సమాజానికి అండగా నిలిచిన యోధుడని అన్నారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు దువాసి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ సభ్యులు సంపత్ యాదవ్, మేడగోని రవీందర్, మంథని శ్రీనివాస్, అడిగొప్పుల రాజు, పొన్నం అంజయ్య, అజయ్, సట్లపల్లి అనిరుద్, పవన్, శ్రావణ్, మద్దెల శ్రీనివాస్, శివ, మోహన్, రాజేశం, లింగన్న, జనార్ధన్, రాజ్ కుమార్‌తోపాటు వందల సంఖ్యలో కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వీపీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, ఫిబ్రవరి20: ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డులో వివరాలు, బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్యా రెడ్డి వర్చువల్‌గా జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 5–15 ఏళ్ల లోపు గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్ డేట్ చేయించుకోవాలన్నారు. 18 ఏళ్లు దాటిన వారి ఆధార్ నమోదుకు సంబంధించి తహసీల్దార్ లాగిన్‌లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ కోసం పాఠశాలలో క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల రావు, డీఆర్వో డీ మాధవి, జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి, ఎల్ డీఎం వెంకటేశ్, సీఐ ప్రవీణ్ కుమార్, ఈడీఎం కవిత పాల్గొన్నారు.

కోడ్ ముగిశాక ప్రోసిడింగ్స్ పంపిణీ

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ ఉంటే విచారించి అర్హత మేరకు మంజూరు పత్రాలు సిద్ధం చేయాలన్నారు. మిగిలిన గ్రామాల్లో ఇందిరమ్మ దరఖాస్తులను వెరిఫై చేసి ప్రభుత్వానికి వివరాలు అందించేందుకు నివేదికను ఈనెల 27 నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు.మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీవో కాళింది, జడ్పీ సీఈవో నరేందర్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీశ్ బాబు, డీపీవో వీర బుచ్చయ్య, ఇంజినీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 20: రామగుండం కార్పొరేషన్ పరిధిలోచేపట్టిన అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని కలెక్టర్, బల్దియా ప్రత్యేక అధికారి కోయ శ్రీహర్ష సూచించారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారుల పనితీరుపై ఇన్‌చార్జి కమిషనర్ జే అరుణ శ్రీతో కలిసి సమీక్ష నిర్వహించారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్‌లో నిర్దేశించిన ఆస్తి పన్నులు గడువులోగా పూర్తి స్థాయిలో వసూలు చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. ఈఈ రామన్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పనితీరు మెరుగుపర్చాలి

అంగన్‌వాడీ కేంద్రాల పని తీరు మెరుగుపర్చాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ప్రతి సూపర్‌వైజర్ తన పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను రెగ్యులర్‌గా మానిటర్ చేయాలని సూచించారు. మానసిక వైకల్యం గల పిల్లలను ముందుగానే గుర్తించి వారిని మనోచైతన్య పాఠశాలలో చేర్పించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సీడీపీఓ అలేఖ్య, అధికారులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడే పార్టీ సీపీఐ

మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

ఓదెల, ఫిబ్రవరి 20: పేదల పక్షాల పోరాడే పార్టీ సీపీఐ అని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తెలిపారు. గురువారం కనగర్తిలో సీపీఐ మండల సాధారణ సమావేశం కార్యదర్శి కోడెం స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు కావడంతో శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరపడంతో పాటు సభ్యత్వ నమోదు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. సీపీఐ గత 100 ఏళ్లుగా కార్మిక, కర్షక, పేదల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసిన ఘనత ఉందని వివరించారు. పార్టీని పటిష్ట పర్చడానికి పల్లె పల్లెకు, గడప గడపకూ వెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు కాడారి సునిల్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, మణికంఠరెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేత

డ్యూయల్ డెస్క్ బెంచీలలో కూర్చున్న విద్యార్థులు

ఓదెల, ఫిబ్రవరి 20: నాంపానిపల్లిలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలకు కలెక్టర్ కోయ శ్రీహర్ష డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేసినట్లు ఆ పాఠశాల హెచ్ఎం సునీత తెలిపారు. కలెక్టర్ మంగళవారం ఓదెల మండలంలో పర్యటన సందర్భంగా నాంపానిపల్లి యూపీఎస్ పాఠశాలను సందర్శించా రు. ఈ సందర్భంగా ఇక్కడి విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ అవసరాలను కలెక్టర్ గుర్తించారు. వెంటనే డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపించినట్లు హెచ్ఎం తెలిపారు. ఇందుకు కలెక్టర్‌కు గ్రామస్థులతో పాటు ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. డ్యూయల్ డెస్క్ బెంచీలలో కూర్చుని విద్యార్థులు సంబుర పడుతున్నారు.

నేడు పెద్దపల్లికి 'బండి' రాక

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి20: కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం పెద్దపల్లికి రానున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు పల్లో సదానందం తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పచ్చిస్ ప్రభారీ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. బండి సంజయ్‌తోపాటు ఎమ్మెల్యేలు కాటిపెల్లి వెంకటరమణా రెడ్డి, పాయల్ శంకర్, ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

మహిళల భద్రత కోసమే షీ టీం

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

రామగిరి, ఫిబ్రవరి 20: మహిళలు, విద్యార్థినుల భద్రత కోసమే షీ టీం ఉందని షీ టీం సభ్యురాలు స్నేహలత అన్నారు. షీ టీం ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో మండలంలోని బేగంపేట ఎక్స్‌రోడ్డులో గల కాకతీయ స్కూల్‌లో గురువారం విద్యార్థినులకు షీ టీం సేవలపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన కూడళ్లలో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరం నిఘా పెడుతున్నట్లు వివరించారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లకు చిక్కి డబ్బులు పోగోట్టుకున్నారని వివరించారు. లోన్ యాప్స్ వంటి వాటి జోలికి వెళ్లొద్దని సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైనట్లయితే 1930కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు మౌనిక, సురేశ్, హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దవాఖానలో పండ్ల పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 20: పీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. నిరాశ్రయులు, నిరుపేదలు, అభాగ్యులకు అండగా పీఎన్ఆర్ ట్రస్ట్ మరిన్ని సేవలతో ముందు నిలుస్తున్నట్లు అధ్యక్షుడు పెండు డిలైట్ పేర్కొన్నారు. ఇక్కడ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పెంద్రు జీవన్, కార్యనిర్వాహక సభ్యులు దాసరి బాలకృష్ణ, సలిగంటి సుమంత్, స్వచ్ఛంద కార్యకర్తలు దాసరి అరుణ, సునీత, ఆర్ హేమలత, కే శ్యామ్ ఉన్నారు.

200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

ముత్తారం, ఫిబ్రవరి 20: మండలంలోని ఖమ్మం పల్లి, అడవి శ్రీరాంపూర్, లక్కారం, ఓడేడు గ్రామాల్ల ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం పానకం సుమారు 200 లీటర్లు ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. నాటు సారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక్కడ సిబ్బంది రాజేందర్, రాజ్ కుమార్, నిరంజన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ దంపతులకు సన్మానం

కోల్‌సిటీ, ఫిబ్రవరి 20: రామగుండం 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ